
సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 16 । జూలై । 2024 । పేజీలు : 10



దీప్తా, కులసుందరీగా దర్శనం ఇచ్చిన అమ్మవారు

పదవ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు

5 లో








# ప్రజాభిప్రాయానికే ప్రాధాన్యం

వ్యవసాయాన్ని ఆదుకునేలా రైతు భరోసా

రైతు భరోసా విషయంలో ప్రజల అభిప్రాయమే జీవోగా రాబోతుంది

తమది ప్రజా ప్రభుత్వమని ... ప్రజల ఆలోచనల మేరకే నిర్ణయం తీసుకుంటాం

అర్హులైన వారికే రైతు భరోసా పెట్టుబడి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హామీ అమలుకే ప్రజాభిప్రాయ సేకరణ

హాజరైన మంత్రులు పొంగులేటి, తుమ్మల, కొండా సురేఖ, సీతక్క

ఆరు జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, రైతులు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , జూలై 15: వ్యవసా యాన్ని ఆదుకునేలా రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రైతు భరోసా పథక విధి విధానాల పై ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రి వర్గ ఉప సంఘం చైర్మన్ మల్లు భట్టి విక్రమార్క, సభ్యులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ , హౌసింగ్ , సమాచార మిగతా 2లో..




చిన్నారులకు తొలి ఒడి అమ్మ వడి.. మలిఒడి అంగన్వాడి

ఒత్తిడి లేని విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి దనసరి సీతక్క



5 లో



లోనె శ్రావణ్ కుమార్
కాంగ్రెస్ యూత్ నాయకులు - జనగామ జిల్లా

# ప్రజాభిప్రాయానికే ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి..

శాఖ మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ , అటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, ఎంపిలు , ఎమ్మెల్సీస్,



ఎమ్మెల్యేలు, రైతులు హాజరైన్నారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మా ట్లాడు తూ రైతు భరోసా పథకాన్ని అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సమా వేశాలు నిర్వ హించి రైతుల అభిప్రాయాల మేరకు శాసన సభ సమావేశాల్లో చర్చించిన అంశాలను అంశాలను తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు హామిలను ప్రకటిం చామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని హామీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేం దుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్‌లో నిర్వహించిన సమావేశంలో రాహు ల్ గాంధీ రైతులకు పలు గ్యారెంటీలను ప్రకటించారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రైతులందరి అభి ప్రాయాల మేరకు ప్రజా ప్రభు త్వం రైతు భరోసా పై నిర్ణయం తీసుకుంటుం దన్నారు. రైతులకు పంట సాయం కోసం ప్రభు త్వం అందించే ప్రతి పైసా ఎక్కడ కూడా దుర్విని యో గం కాకూడదనే రైతులు, రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమావేశాల్లో సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కట్టే పన్నులతో ప్రజల సంక్షేమం కోసం పథకాలను అందిస్తున్నామన్నారు. రైతు భరోసా విషయంలో ప్రజల అభిప్రాయమే జీవోగా రాబోతుందని తెలిపారు. సంపూర్ణంగా ప్రజలు ఏమి చెబితే దాన్నే అమలు చేస్తామన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని ప్రజల ఆలోచనల మేరకు నిర్ణయం తీసుకుంటుందన్నారు. సమావేశాల్లో ప్రతి రైతు చెప్పిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని వాటి పై చర్చిస్తామన్నారు.

## రైతుల సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వం వెనకడుగు వేయదు: మంత్రి పొంగులేటి

రైతుల సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వం వెనకడుగు వేయదని రైతుల నిర్ణయాలే ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలుగా పరిగణిస్తామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదో డి రాజ్యం రావాలని, మంచి ప్రభుత్వం కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారని, అందుకు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదిం చారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడే నాటికే 7 లక్షల కోట్ల అప్పు భారంతో తమకు అప్పగిం చారని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమాలను తమ ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రైతులను , నిరుద్యోగులను రెచ్చ గొట్టే ప్రయత్నం ప్రధాన ప్రతి పక్షం చేస్తుందన్నారు. ఇనక్మ్ టాక్స్ పాన్ కార్డ్ ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వరని చేస్తున్న దుష్ప్రచారం సరి కాదన్నారు. రైతుల సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వం వెనకడుగు వేయదన్నారు.




## వ్యవసాయ రంగానికి పెద్దపీట: మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

గత ఆరు నెలల క్రితమే తమ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణలో అత్యంత ప్రాధా న్యత కలిగిన వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయాలని సోనియా గాంధీ, రాహుల్ గాంధీల సూచనల మేరకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో 7562 కోట్ల రూపాయ లను ప్రభుత్వం జమ చేసిందన్నారు. రైతుబంధులో జరిగిన అనేక అవకతవకలు రైతు భరోసా విషయంలో జరగకూడదనే ఉద్దశంతోనే రైతుల అభిప్రాయాలను తీసుకొనేందుకు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్య రైతులు, చిన్న, సన్న కారు రైతులకు ఏ విధంగా మేలు జరుగుతుందనే సమావేశాల్లో అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టం జరిగితే ఎలాంటి పరిహారం రాక పోయేదని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టపోతే బీమా ఇవ్వాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు.





## ప్రజలు హర్షించే విధంగా రైతు భరోసా : మంత్రి కొండా సురేఖ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అర్హులైన రైతులకు రైతు భరోసా ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నారని రాష్ట్ర పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కి రైతు బంధు విషయంలో కటాఫ్ పెట్టుకోవాలని తాను చెప్పానని, తాను చెప్పిన విషయాన్ని వినకపోగా మిగిలిన 20 శాతం మంది రైతుల కు కూడా రైతు బంధు వర్తింప చేయడంతో ప్రజాధనం దుర్వినియోగం అయిం దన్నారు. ఇందిరా గాంధీ నిరుపేదలకు అందించిన భూములను ధరణి పోర్టల్ రాకతో అన్యాయం జరిగిందన్నారు. ప్రజాభి ప్రాయ సేకరణతోనే న్యాయం జరుగుతుందని నాలు గు గోడల మధ్య జరగదని ప్రజల హర్షించే విధంగా రైతు బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుం దని తెలిపారు. పంటలకు బీమా ఎలా చేస్తున్నామో అదేవిధంగా పశువులకు కూడా బీమాను వర్తింప చేస్తే బాగుంటుందన్నారు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు లకు మేలు చేసేందుకు రైతు భరోసా పథకాన్ని తీసుకు వస్తున్నారన్నారు. ప్రజలు హర్షించే విధంగా రైతు భరోసా ఉంటుందని మంత్రి కొండా సురేఖ అన్నారు.




## వ్యవసాయం చేసే రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం : మంత్రి సీతక్క

అసలైన రైతులకు రైతు భరోసా అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అన సూయ సీతక్క అన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు పేరుతో అందించిన పథకంలో లోపాలు ఉన్నాయన్నారు. నిజమైన రైతులకు, కష్టపడే రైతులకు రైతు బంధుతో అన్యాయం జరుగు తుందన్నారు. పేరుకే పెట్టుబడి పథకం అయినా నిజమైన రైతులకు అందలేదన్నారు. అసలైన రైతులకు రైతు భరోసా అందించాలని తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు భరోసా విషయంలో రైతుల అభి ప్రాయం అనేది ఎంతో ముఖ్యమని, అందుకే జిల్లాల వారీగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి రైతుల అభిప్రాయాలను తీసుకొని ఒక మంచి నిర్ణయంతో మంచి పాలసీని తీసుక రానున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థా యిలో పర్య టించి వాస్తవంగా వ్యవసాయం చేసే రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసు కుంటామన్నారు. పేద రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అనంతరం పలు రైతులు, యువ రైతులు , ప్రొఫెసర్లు, వైద్యులు రైతు భరోసాకు సంబంధించి పలు సూచనలు చేశారు. సమావేశంలో రైతులు , అధికారులు పాల్గొన్నారు.



# రైతాంగానికి శాశ్వత పరిష్కారం చూపాలి




**వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు విద్యా ,వైద్యం ఉచితంగా అందించాలి**

**70% సబ్సిడీతో రైతులకు ఎరువులు, పురుగు మందులు అందించాలి**

**సోమిడి శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు**

వరంగల్(కాశిబుగ్గ), జులై 15, మేజర్ న్యూస్ (సూర్య): వ్యవసాయ పత్తుల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వరంగల్ నగరం అబ్బనికుంటాలో రైతు సంఘం భవనంలో సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సంఘ నిర్మాణ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యక్షంగాను,పరోక్షంగాను నేటికీ 75% మందికి ఉపాధినిస్తున్న వ్యవసాయం సంక్షేమంలోకి నెట్టివేయబడిందని, మారుతున్న సాంకేతిక నాగరిక విలువలకు తగిన విధంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా నిర్మాణాత్మకంగా పనిచేయడంలో చిత్తశుద్ధిని చూపలేకపోయిందని ఆరోపించారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నష్టాలలోనే మూతపడటంతో లక్షలాది మంది కార్మికులు ఉద్యోగులు, నిరుద్యోగులుగా మారిపోయారని అన్నారు. ప్రభుత్వాలు రైతాంగానికి అరకొర సదుపాయాలు పేరుతో నగదు సహాయాలను అందిస్తూ, రైతాంగం వ్యవసాయాన్ని నెట్టుకు వచ్చేలా చూస్తున్నారు కానీ శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వాలు ఆలోచించకపోవడం దురదృష్టకరమని అన్నారు.

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని లాభదా యకంగా మార్చాలని చిత్తశుద్ధి ఉంటే డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, మద్దతు ధరను చట్టబద్ధత చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ రంగానికి జాతీయ ఉపాధి హామీ పథకం వర్తింప చేసి,రైతుల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మద్దతు ధర వ్యవస్థను రద్దు చేసి,వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని, ప్రభుత్వం గ్యారంటీతో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు 75% సబ్సిడీతో అందించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వదల రాజయ్య, కోశాధికారి సెల్ల రవీందర్ ఉపాధ్యక్షుడు అంశాల్ రెడ్డి, కమిటీ సభ్యులు బరపటి రవీందర్ ,సోమిరెడ్డి సాంబయ్య, పేరయ్య, బుల్లయ్య, రాజమౌళి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థికసాయం అందచేసిన కాంగ్రెస్ నాయకులు

గీసుగొండ జులై 15 మేజర్ న్యూస్ (సూర్య)మనుగొండ గ్రామానికి చెందిన నల్ల సరోజ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు అల్లం మర్రెడ్డి, కొమ్ము శ్రీకాంత్ పరామర్శించి అల్లం బాల కిషోర్ రెడ్డి పంపిన 5000 రూపాయలు, కొమ్ము శ్రీకాంత్ 5000 చొప్పున పది వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ నమిండ్ల రాజు,గ్రామపార్టీ సీనియర్ నాయకులు తుప్పరి నర్సిరెడ్డి, పేర్ల రవి,చాపర్తి కనకయ్య,మాదాసి రాంబాబు, గాడుదుల బొందాలు,యంబాడి మహేందర్,కందికొండ రాజు కుమార్, సరికిటి రవి,కంపెల్లి మొగిళి,గొల్కటి జంపయ్య, మాదసి రవి తదితరుల పాల్గొన్నారు.

## అంగన్వాడి పాఠశాలలో వర్షపు నీరు



కాటారం, జూలై 15, మేజర్ సూర్య న్యూస్, కాటారం మండలం శంకరంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి లోని అంగన్వాడి పాఠశాలలో వర్షపు నీరు చేయడంతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. ఇక్కడ 20 విద్యార్థులు చదువుతున్నారు . ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పాఠశాల ఆవరణ చుట్టు నీరు చేరడంతో టీచర్లు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం వచ్చిన ప్రతిసారి ఇదే పరిస్థితి నెలకొంది, చిన్నారులకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నించారు. ఉన్నతాధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మానవత్వం చాటుకున్న కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్

కన్నాయిగూడెం, జులై 15(మేజర్ న్యూస్ సూర్య ): కన్నాయిగూడెం మండలం గూర్రేవుల గ్రామానికి చెందిన షేక్ హసీనా గత కొన్ని రోజులుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ మూడు రోజుల క్రితం వరంగల్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. నొప్పి రావడానికి గల కారణాలు తెలుసుకోవలసిన అన్ని రకాల టెస్ట్ లు చేసుకోవడం జరిగింది. ఆ టెస్ట్ రిపోర్ట్ ఆధారంగా గర్భసంచి ఆపరేషన్ చేయాలని వైద్యులు చెప్పడం జరిగింది. ఆర్థికస్తోమత అంతంత మాత్రమే కావడంతో దాతల సహాయం కోరడం జరిగింది.ముప్పనపల్లి సహాయనిధి వాట్సాప్ గ్రూప్ లో సహాయం కొరకు పోస్ట్ చేయడంతో స్పందించిన కన్నాయిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఇనుగాల వెంకటేష్



స్పందించి సోమవారం రోజున బాధిత కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలు నగదు రూపంలో అందించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ బాధలు తెలుసుకుని తమ కష్టాల్లో ఆర్థిక సహాయం చేసిన ఎస్ఐ గారికి రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయనిధి సభ్యులు తిప్పనపల్లి విజయ్, రాజు, కిరణ్, సల్మాన్ పాల్గొన్నారు.

# అటెండర్ నుండి జిల్లా కలెక్టర్ దాకా సమయపాలన పాటించాలి

**లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో**

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీసు ఎదురుగా నిరసన**

**రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్**

మహబూబాబాద్ రూరల్, జూలై 15, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా లో అటెండర్ నుండి జిల్లా కలెక్టర్ వరకు సమయపాలన పాటించాలని లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సవ్ తొప్పో కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గుగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ నెల రాగానే లక్షల రూపాయల జీతం తీసుకుంటూ సమయపాలన పాటించకుండా,విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ యంత్రాంగం పై చర్యలు తీసుకోవాలి అని అన్నారు. సామాన్య ప్రజలు తమ గోడు వినిపించుకోవడానికి సమయానికి 10 గంటలకే అధికారుల వద్దకు వస్తున్నారు కానీ అధికారులు మాత్రం 11 గంటల తర్వాత 12 గంటల తర్వాత వస్తున్నారు అని అన్నారు.దీని ద్వారా ప్రజలు అసహనానికి గురవుతున్నారు అని తెలిపారు.సమయపాలన పాటించని అధికారుల పై ఎల్ హెచ్ పి ఎస్ ప్రత్యేక నజర్ పెట్టింది అని ఆధారాలతో సహా బయటపెడతం అని తెలిపారు.ఈ నిర్లక్ష్యపు అధికారుల వల్లే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, దీనిని రేవంత్ రెడ్డి గమనించి అట్టి అధికారుల పై చర్యలు తీసుకోవాలి అని అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో వున్న కొంత మంది అధికారులే 11.30 వచ్చారు ఇదే సాక్ష్యం అని తెలిపారు. చర్యలు తీసుకొని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు వినతి పత్రం సమర్పించినా వారిలో జిల్లా ప్రధాన





సలహాదారుడు బానోతు విష్ణు నాయక్,జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్ నాయక్, పార్లమెంట్ ఇంఛార్జి రాందాస్ నాయక్, విద్యార్థి విభాగం శివ వర్మ నాయక్,కురవి మండల అధ్యక్షులు శ్రీను నాయక్,బయ్యారం మండల నాయకులు చంద్ర శేఖర్ నాయక్, మంగిలల్ నాయక్,ప్రవీణ్ నాయక్ ,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజావాణి దరఖాస్తులను
# వెంటనే పరిష్కరించాలి



మహబూబాబాద్ ప్రతినిధి, జులై15,మేజర్ న్యూస్(సూర్య): ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) డేవిడ్ లు సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై వినతులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుల ను అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) డేవిడ్ లు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు దరఖాస్తుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు పరిష్కారానికి తగు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖ 58, డిఆర్డిఏ 13, విద్యుత్ శాఖ 1, మున్సిపల్ శాఖ 10, పోలీస్ శాఖ 02, ఇలా వివిధ విభాగాలకు చెందిన మొత్తం (125) దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నర్మద, సీపీఓ సుబ్బారావు,డిఈఓ రామారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ కల్వాల హెచ్ఎం దాతృత్వం
### రూ.40 వేల టీషర్టులు, సామాగ్రి పంపిణి




కేసముద్రం,జూలై 15, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కల్వాల ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం.కళ్లెం వీరారెడ్డి తన పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చుతో సమకూర్చిన రూ.40 వేల విలువైన టీ షర్టులు, టై,బెల్టులు,ఐడి కార్డులు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ..వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థులకు విద్యతో పాటు అన్ని వసతులు కల్పిస్తున్న హెచ్.ఎం. వీరారెడ్డి తోపాటు ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ఎం.మౌనిక ఉపాధ్యాయులు గనె యాదగిరి, డి.గోపి,వి. సుమలత, సీహెచ్ స్వరూప బి.హరిక్రిష్ణ,జి. కృష్ణ,ఎం. శ్రీదేవి,జి. మోహన కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు చంద్రశేఖర్,యాకన్న,రవి, స్రవంతి,రేవతి తదితరులు పాల్గొన్నారు.


# ఉప ముఖ్యమంత్రి బట్టి, మంత్రులకు
# స్వాగతం పలికిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

వర్దన్నపేట.జులై15(మేజర్ న్యూస్ సూర్య); తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం విధివిధానాలపై ఉమ్మడి జిల్లా రైతులతో హన్మకొండ కలెక్టర్ లో నిర్వహించిన సదస్సులో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ





మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లకు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.





# అద్దె భవనంలో గీసుగొండ శాఖ గ్రంథాలయం

**ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో నూతన భవనం ఏర్పాటు చేయాలంటున్న పాఠకులు**

**స్థలం లేక బస్తాసంచుల్లో మూట కట్టిన వందలాది పుస్తకాలు**

**గ్రామ పంచాయితీల నుండి విడుదల కానీ సెస్ (రుసుం)**

**సెస్ విడుదల అయితేనే గ్రంథాలయాల అభివృద్ధి**

**మేకల చిన్నబాబు, గ్రంథ పాలకుడు**





గీసుగొండ జులై15 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయం అద్దె భవనంలోనే కొనసాగుతుంది.ప్రభుత్వ స్థలం ఉన్న నూతన గ్రంథాలయాన్ని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని పాఠకులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అద్దె భవనంలో ఉన్న గ్రంథాలయానికి సరైన స్థలం లేక విలువైన వందలాది పుస్తకాలు బస్తా సంచుల్లో నింపి మూటకట్టారు. విజ్ఞాన సంపదను అందించే పుస్తకాలు బస్తా సంచుల్లో మూట కట్టి ఉండటం తో పాఠకులు,పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేవారు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు.ఈ సమస్య పై గ్రంథపాలకుడు మేకల చిన్న బాబును వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం అద్దె భవనంలో కొనసాగుతుందని, గత ప్రభుత్వం కొత్త జిల్లాలను ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కేంద్రం గీసుగొండలో ఏర్పాటు చేస్తారన్న సమాచారంతో జిల్లా గ్రంథాలయాన్ని గీసుగొండలో ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లా ఏర్పాటు పై కొన్ని సమస్యలు రావడంతో రూరల్ జిల్లా ను రద్దు చేసి వరంగల్ గా ప్రకటించడంతో జిల్లా గ్రంథాలయ కార్యాలయాన్ని హన్మకొండకు తరలించారని తెలిపారు.ప్రస్తుతం గీసుగొండ శాఖ గ్రంథాలయం గా నడుస్తుందన్నారు.గ్రామ పంచాయితీల నుండి రావాల్సిన సెస్ జమ చేయటం లేదని,సెస్ చెల్లిస్తే గ్రంథాలయం లో అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు.గ్రామ పంచాయితీ ఆవరణలో ప్రభుత్వ స్థలం ఉందని, అక్కడ నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి అనువుగా ఉంటుందని గ్రంథపాలకుడు తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే గ్రంథాలయం పై చొరవ చూపెట్టి ప్రభుత్వ స్థలంలో నూతన గ్రంథాలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. గ్రామ పంచాయితీల ద్వారా వచ్చే 8శాతం సెస్ గ్రంథాలయానికి జమచేసి గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని అన్నారు.



# చిన్నారులకు తొలి ఒడి అమ్మ వడి.. మలిఒడి అంగన్వాడి

## ఒత్తిడి లేని విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి దనసరి సీతక్క

## పిల్లల భవితకు పునాది వేయండి

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి జులై 15 (మేజర్ న్యూస్): ఒత్తిడి లేని విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అంగన్వాడీలో పిల్లలను నమోదు చేయంచి వారి భవిత కు పునాది వేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని మహ్మద్ గౌస్ పల్లి అంగన్వాడి కేంద్రంలో తెలంగాణా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తొ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా మిగలరాదని రాష్ట్రంలో 3 సం.లు



నిండిన ప్రతీ బిడ్డ పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి 15 నుండి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న అమ్మ మాట – అగన్వాడి బాట అంగన్వాడి లో పిల్లలను నమోదు చేయండి వారి భవితకు పునాది వేయండి అనే ముందుమాటతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలకు తొలి ఒడి అమ్మ అయితే మలిఒడి అంగన్వాడీ కేంద్రాలేనని ఆన్నారు. పేద పిల్లలకు పౌష్టికాహారం, విద్య, భద్రత అందేలా చూడాలన్నారు. అమ్మ స్థానంలో ఉన్న అంగన్వాడీ సిబ్బంది, పిల్లలకు అమ్మ ప్రేమను పంచేలా చూడాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం నూతన విధానాన్ని అమలులోకి తీసుకువచ్చిందని అందులో భాగంగానే అంగన్వాడీలోని పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంతోపాటు విద్యను కూడా అందించాలని ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియం నర్సరీ విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు తొలి గురువు అమ్మ ఒడి – మలి గురువ్వు అంగన్వాడి అని అన్నారు. గతంలో ఎప్పుడు లేనటువంటి విధంగా అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులను ప్రభుత్వం అందిస్తుందని , ఆట వస్తువులు, పౌష్టిక ఆహారం అందిస్తున్నామని ప్రతి బిడ్డ తల్లి తమ బిడ్డలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని అక్కడ మంచి ఆహారం మంచి బడి అన్ని వసతులు ఉన్నాయని చెప్పాలని అన్నారు. చదువంటే బరువులు మోసే యంత్రం లా పిల్లలను మార్చడం కాదని, బాధ్యత కల్గిన పౌరులుగా ఎదిగేలా వారిని తీర్చిదిద్దడమని అన్నారు. నేటి సమాజంలో చదువుల పేరు మీద పిల్లలపై ఎన్నో విధాలుగా ఒత్తిడి పెరుగుతుందని, దాని కారణం గా వారు ఎన్నో ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలాంటి ఇబ్బందులకు దూరంగా పిల్లకు ఆహ్లాదకరంగా ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. తల్లి ఒడిలో నుండి అంగన్వాడీ బడి లోకి వస్తున్న పిల్లలందరికీ అదే తల్లి ప్రేమతో వారికి సరైన విద్యా బుద్ధులు నేర్పేలా అంగన్వాడీ టీచర్లకు ముందస్తు శిక్షణ ఇవ్వడం జరిగిందని, నేటి నుండి రాష్ట్రం లోని అంగన్వాడీ కేంద్రాలన్నీ ప్రీ స్కూల్స్ గా పని చేస్తాయని, ఈ ప్రీ స్కూల్స్ లలో పిల్లలకు ఎలాంటి మానసిక ఒత్తిడి లేని ఆట పాటలతో కూడిన విద్యాభ్యాసం నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, తద్వారా పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా, బాధ్యతాయుతంగా ఎదుగుతారని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా



మహిళలతో, గ్రామంలోని తల్లి తండ్రులతో సమావేశమై అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ప్రీ స్కూల్ సేవల గురించి వివరించడం జరుగుతుందని, తరువాత అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా తల్లితండ్రులు 3 నుండి 5 సం.లోపు వయస్సున్న తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి వారు పూర్వ ప్రాథమిక విద్యను పొందేలా చూడాలని రాష్ట్రాలోని తల్లి తండ్రులకు పిలుపునిచ్చారు. అంగన్వాడీ నాణ్యమైన సరుకులు పొందడం మన హక్కు కావున లబ్దిదారులు తీసుకుంటున్న సరుకుల్లో ఏమైనా నాణ్యత లోపిస్తే వెంటనే వెనక్కు ఇచ్చి నాణ్యమైన సరుకులను మాత్రమే పొందాలని, వాటినే లబ్ధిదారులకు అందించాలని సూచించారు. ప్రభుత్వం తొందరలోనే అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, 5 లక్షల రూపాయలతో నూత గృహాలను నిర్మించడానికి కావాల్సిన ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, ప్రతి నియోజక వర్గానికి ప్రభుత్వం 3,000 గృహాలను మంజూరు చేస్తుందని, రైతు భరోసా పై అభిప్రాయాలను సేకరించి విధివిధానాలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. 5 సం.లు వయస్సు నిండి ప్రాథమిక పాఠశాలకు ప్రమోట్ అయిన పిల్లలు ప్రత్యేక వస్త్రధారణలో రాగా వారికి మంత్రి సర్టిఫికెట్లు ప్రధానం చేసి 'గ్రాడ్యుయేషన్ డే' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఓ ఎస్ డి మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డిడబ్లుఓ స్వర్ణలత లెనినా, సిడిపిఓ లు కె.స్వాతి, వి హేమలత, జి మల్లీశ్వరి, శిరీష, ప్రేమలత, ములుగు ఓంకార్, ప్రీ స్కూల్ లో చేరిన పిల్లలు, సంబంధిత అధికారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# దీప్తా, కులసుందరీగా దర్శనం ఇచ్చిన అమ్మవారు

హనుమకొండ, జూలై 15, మేజర్ న్యూస్: శ్రీభద్రకాళి దేవాలయంలో శాకంబరి నవరాత్ర మహోత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు దీప్తా సాయంత్రం జ్ఞానశక్తిని కులసుందరీగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మ వారిని దేవాదాయ , ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ ఎంఎండి





కృష్ణవేణి, ఉప కమిషనర్ టి. శ్రీకాంతారావు, సహాయ కమీషనర్ రామల సునీతలు దర్శించుకునిఅమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. శాకంబరీ నవరాత్ర మహోత్సవాలలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట అమ్మ వారి ఉత్సవ మూర్తులతో ఇచ్చా శక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి దీప్తా గాను షోడ శ్రీ క్రమాన్ని అనుసరించి జ్ఞాన శక్తిని కులసుందరీ గాను అలం కరించి అమ్మవారికి పూజారాధనలు నిర్వహించారు. సోమవారం కావడంతో భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచి నీటి సౌకర్యం , ప్రత్యేక క్యూ లైన్ , ప్రసాదములు తదితరఏర్పాట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి శేషు భారతి పర్యవేక్షించారు.

# గేట్ పరీక్షలో అల్ ఇండియా ర్యాంక్ సాధించిన విద్యార్థినిని సన్మాంచిన మంత్రి దనసరి సీతక్క



తాడ్వాయి జులై15మేజర్ న్యూస్ సూర్య : సోమవారం ఇంచర్లలో గేట్ పరీక్షలో ఆల్ ఇండియా 104 ర్యాంకు సాధించిన తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన సంకే పల్లవిని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా ఎస్ పి శబరిష్ తొ కలసి శాలువాతో సత్కరించి లాప్ టాప్ ను అందచేసి అభినందించారు .ఈ సందర్భంగా కుమారి సంకే పల్లవి మాట్లాడుతూ మంత్రి, కలెక్టర్ గార్లతో ఈ రోజు వేదిక పై నిలబడి సన్మానించుకోవడం చాల సంతోషం గా ఉందని అన్నారు.విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశనుంచే జీవిత ఆశయం కోసం అహర్నిశలు కృషి చేయాలని, చదువుకు ఏది ఆటంకం రాదని ,తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించి గేట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించాలని నాన్న మరణించినప్పటికీ కుటుంబ సభ్యుజూ ప్రోత్సాహం,దాతల సహాయం తొ చదివి ర్యాంకు సాధించానని మరెన్నో విజయాలను సాధించాలని జీవిత ఆశయం పట్టుదలతో ముందుకు వెళుతున్నానని ప్రతి విద్యార్థి, విద్యార్థి దశలోనే జీవిత ఆశలను ఎంచుకోవాలని

# ఆన్లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలి

## బెట్టింగ్ లో 20 లక్షలు నష్టపోవడంతో రైలు క్రిందపడి ఆత్మహత్య

రఘునాథపల్లి, జులై 15 , మేజర్ న్యూస్: ఆన్లైన్ బెట్టింగ్ కారణంగా ఆర్థికంగా నష్టపోయిన యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.రఘునాథపల్లి మండ లానికి చెందిన దేవర రాజు ఆన్లైన్ బెట్టింగ్ తో 20 లక్షల వరకు నష్టపోవడంతో మనస్థాపంతో రఘునాథపల్లి రైల్వే స్టేషన్ లో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు రైల్వే నిడిగొండ రైల్వే గేట్ మెన్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడని సమాచారం.



## విశ్రాంత ఉద్యోగిని పరామర్శించిన సమ్మయ్య గౌడ్



కేసముద్రం, జూలై 15, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి పొల్లూరు దూడయ్య ప్రమాదవశాత్తు జారి పడి ఎముకలు విరిగిపోగా విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు,సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ సోమవారం బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా దూడయ్య త్వరగా కోలుకోవాలని సమ్మయ్య గౌడ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చీకటి వేలాద్రి గౌడ్,బండారు రాజు గౌడ్, ఫౌండేషన్ సభ్యులు గండి వీరేందర్ గౌడ్,గోపాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బురద మయంగా రోడ్డు...!

### ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు, వాహనదారులు ప్రయాణికులు



చెన్నారావుపేట జూలై 15 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని బిసి కాల నిలోని ప్రధాన రహదారి బురదమయంగా మారింది. చిన్న చిన్న వర్షాలకే రోడ్డు మొత్తం చిత్తడిగా మారుతుంది. ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే గ్రామస్తులు, వాహ నదా రులు, ప్రయా ణికులు అనేక ఇబ్బందులు పడుతున్నా రు. ప్రభుత్వాలు మారుతున్నా గ్రామంలోని బిసి కాలని రోడ్డు పాపయ్య పేట గ్రామం నుండి ఎల్లాయగూడెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిని ఎవరు పట్టించు కోవడం లేదని అటు పాపయ్య పేట గ్రామస్తులు ఇటు ఎల్లాయగూడెం గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఈ రహదారి గుండా ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ఈ రోడ్డు గుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు బురదలో జారిపడి గాయాల పాలైన సంఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వ పాలకులు బురదమయంగా మారిన రోడ్డు పై మోరాన్ని పోసి బాగు చేయాలని దళిత రత్న వడ్డూరి కుమార స్వామి ,గ్రామస్తులు, వాహనదారులు, ప్రయాణికులు, పలువురు కోరుతున్నారు.

## ఒంటరి మహిళలకు పింఛన్లు ఇవ్వాలి




కేసముద్రం, జూలై 12, మేజర్ న్యూస్ (సూర్య): ఒంటరి మహిళలకు ప్రభుత్వం తక్షణమే పింఛను మంజూరు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు. కేసముద్రం స్టేషన్ లోని కట్టు కాలువ తండాలో సోమవారం జయరాజ్ మాట్లాడుతూ..గత రెండు , మూడు సంవత్సరాల క్రితం భర్త చనిపోయిన ఒంటరి మహిళలు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్న పింఛన్ల ఊసేత్తలేదని, వెంటనే స్పందించి దరఖాస్తులు స్వీకరించి తక్షణమే ఒంటరి మహిళలకు,వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు మంజూరు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో లౌడియా శారద, భూక్య రుక్మిణి, జాటోత్ కవిత,మంద మమత,ఓర్సు సోమలక్ష్మి, ఉపేంద్ర,విజయ తదితరులు పాల్గొన్నారు.

# బురద రోడ్ల పై నడవలేక పోతున్నాం

### -గ్రామాలలో పెరుగుతున్న సమస్యలు
### -అదికారులు స్పందించి రోడ్డు వేపిచండి

ఖానాపూరం జులై 15,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూరం మండలంలోని అశోక్ నగర్ గ్రామాంలో మురికి కాలువల సమస్య రోజు రోజు కి ఎక్కువ అవుతుంది వర్షానికి రోడ్ల మీద బురద తో నడవడానికి ప్రజలు నానా ఇంబ్బంది పడుతున్నరు, అలాగే గ్రామంలో అక్కడ అక్కడ గుంతలు ఉండి వాటిలో వర్షపు నీరు ఆగి నీళ్లలో క్రిమి కిటకాలు దోమలు చేరి, వ్యర్థం పదార్దాలు మొత్తం కలుషితం కావడం ద్వారా గ్రామలలో విష జ్వరాలు డెంగ్యూ, మలేరియా, టైపాడ్ లాంటి వ్యాధులు ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. అలాగే రోడ్ల ఐతే నాటు వేయడానికి సింద్ధంగా ఉన్న పొలం ల ఉన్నం





టూ ఉన్నాయి. వర్షం వస్తే పక్కట్టి వారితో నీళ్లు పోయిదగ్గర గోడవలే, ముక్యం గ్రామ పంచాయతీ పరిధిలోని 1 వార్డులో, మరియు 9 వ వార్డ్ డ్యామ్ దగ్గరలో,కందుల అశోక్ వల్ల బజారు అంత కూడా బురద తో నడవలేని పరిస్థితిఉంది ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వంలు ఎన్ని మారిన రోడ్లు మాత్రా మారడం లేదు వర్ష పడితే బురదలో నుండి నడిసి వెళ్లాల్సివస్తుంది.కాలుష్యం ఐనా నీరు వలన దోమలు వృద్ధి చెంది వర్షాకాలంలో తీవ్రమైన విష జ్వరాలు వస్తున్నాయి. అందువలన వరద తీవ్రత వలన తాత్కాలికంగా పోసిన మట్టి కొట్టుకుపోయి బురద పేరుకుపోతుంది తద్వారా దోమల వలన విష జ్వరాలను ప్రబలుతున్నాయి . ఇప్పటికీ అయిన గ్రామ పంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవ చూపి ఏళ్లుగా పేరుకుపోయిన రోడ్ సమస్యను తాత్కాలికంగా కాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తారని అశోక్ నగర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## దేవాలయ భూములను కాపాడాలంటూ కమీషనర్‌కు ఫిర్యాదు



స్టేషన్ ఘనపూర్, జులై 15,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని సర్వేనెంబర్ 641 లో ఉన్నటువంటి శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ భూమిని అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని కోరుతూ విశ్వహిందు పరిషత్,భజరంగ్ దళ్ నాయకులు సోమవారం ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సంద వారు మాట్లాడుతూ దేవాలయ భూమిని అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న కలకోట రంగాచారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. దేవాలయ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి దేవాలయ భూమీలోని అక్రమ నిర్మాణాలు తొలగించాలనిడిమాండ్ చేశారు.లేకుంటే టేండర్ పిలిచి వేలం నిర్వహించి అక్రమ నిర్మాణాలపై సుంఖం విదించాలన్నారు. లేని ఏడల విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షులు కూరోజు సదానంద చారి,విశ్వహిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు అందె వేణు,బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ గుర్రం అరవింద్, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ కుంబం కుమారస్వామి, హిందూ సంఘాల నాయకులు ముక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.




## యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వీరబాబు పెద్ద బోయిన ఎన్నిక



మరిపెడ,జూలై 15,మేజర్ న్యూస్(సూర్య): భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ )తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో నూతన రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వీరబాబు పెద్ద బోయిన నీ ఎన్నుకున్నట్లు ఆ సంఘ జాతీయ కో-కన్వీనర్ వంగూరి వెంకటేశ్వర్లు ప్రతిక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కరం కోసం నిరంతరం ఉద్యమిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్శిటీల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు.రాష్ట్ర హక్కులను హరించడం సిగ్గు చేటు అన్నారు.వైద్య విద్య అర్హత పరీక్షను నిర్వాహించుకోనే హక్కును రాష్ట్రలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెడింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ 8,317 కోట్లా రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రైవేట్ యూనివర్శిటీల అగడాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి వాటి అడ్మిషన్లపై,ఫీజులపై విచారణ జరుపాలని కోరారు. మరియు ప్రభుత్వ యూనివర్శిటీలకు రెగ్యులర్ వి.సి.లను నియమించాలని తెలిపారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

## గ్రామాల్లో ఎట్టకేలకు వీధి దీపాల ఏర్పాటు...!

### 'సూర్య' కథనానికి స్పందన



చెన్నారావుపేట జూలై 15 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో ఎట్టకేలకు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఇటీవల 'సూర్య దినపత్రికలో గ్రామాల్లో వెలగని వీధి దీపాలు... ఇబ్బందులు పడుతున్న చెన్నారావుపేట, కట్టయ్య పల్లె గ్రామస్తులు'...అని వచ్చిన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. మండల పంచాయతీ అధి కారులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు సంబంధిత వీధిలైట్లకు సంబంధించిన అధికారులతో మాట్లాడి నూతన విద్యుత్ దీపాలను తెప్పించి సోమవారం చెన్నారావుపేట, అక్కల్ చెడ గ్రామ శివారు కట్టయ్య పల్లెలో విద్యుత్ స్తంభాలకు గ్రామపంచాయతీ సిబ్బందితో వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వికాస్ గౌడ్, సత్యనారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది మంగ సాంబయ్య, కరెడ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు చెట్లు చాలా అవసరం: మంత్రి సీతక్క

**వన మహోత్సవం లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలి**

**వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి**

**అడవి ఆకలి తీర్చే కేంద్రగారం**

ములుగు, సూర్యప్రతినిధి జులై 15 (మేజర్ న్యూస్): వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 13 లక్షల 45 వేల మొక్కలు నాటే లక్ష్యం నిర్ణయించారని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలను భాగస్వామ్యులను చేసి లక్ష్యాన్ని సాధించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క తెలిపారు. సోమవారం ములుగు మండలంలోని ఇంచర్ల ఎర్ర గట్టమ్మ వద్ద 63 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గట్టమ్మ ఏకో పార్క్ లో మంత్రి సీతక్క 75 వ వన మహోత్సవం కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పి షభరిష్, సీసీఎఫ్ ప్రభాకర్ లతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 75 వ వన మహోత్సవం కార్యక్రమంలో అందరం మన వంతుగా ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో అధికారులు ప్రజాప్రనిధులు కలిసి చెట్లు



నాటే కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని అన్నారు. వన మహోత్సవంలో విరివిరిగా మొక్కలు నాటి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. నాటిన మొక్కలకు ట్రీ గార్డ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోని మొక్కలను సంరక్షించాలని పేర్కొన్నారు. ప్రజల కోసం ఇంచర్ల గ్రామ సమీపంలోని ఎర్ర గట్టమ్మ వద్ద అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అడవి చాలామందికి ఆకలి తీర్చే ఆదాయ కేంద్రమని ఆన్నారు. సగటు మానవ జీవితం అటవీ పై ఆధారపడుతుందని , పిల్లల మనసు ఎంత స్వచ్ఛంగా ఉంటుందో అంతటి స్వచ్ఛమైన ఆహారాన్ని అటవీ నుంచి పొందవచ్చని తెలిపారు. మానవ సమాజం అటవీ ప్రాంతాలలో జీవనం కొనసాగించి నాగరికత వైపు అడుగులు వేసిందని, అడవులను కాపాడుకోవడం ద్వారా మానవాళి మనుగడను అనేక సంవత్సరాలు పెంపొందించుకోవచ్చని అన్నారు. కొన్ని దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో ఎంత అటవీ ప్రాంతం ఉంది వాటి ద్వారా స్థానిక ప్రజలు ఎలాంటి ప్రయోజనాలు పొందారు అనే అంశాలపై అక్కడి నివసించే వృద్ధులతో వివరాలు సేకరించి కథల రూపంలో పాఠశాల విద్యార్థులకు అందిస్తే వారికి అడవుల వల్ల ఇలాంటి ప్రయోజనాలు చేకూరుతాయో సులభంగా అర్థమవుతుందని ఇలాంటి నూతన ప్రణాళికలను రూపొందించాలని అటవీ శాఖ అధికారులకు సూచించారు. మొక్కతో – మొక్కులు చెల్లిస్తాం అనే నూతన విధానాన్ని అమలు తీసుకురావాలని ముఖ్యంగా మేడారం ప్రాంతంలో వనదేవత దర్శనం కోసం అనేకమంది భక్తులు వస్తున్నారని కానీ అటవీ ప్రాంతంలో కొలువైన వనదేవతలుగా ప్రసిద్ధి చెందిన ఇక్కడి ప్రాంతం మాత్రం అటవీ విస్తీర్ణాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి ఇక్కడికి వచ్చే భక్తులతో మొక్కతో మొక్కులు చెల్లిస్తాం అంటూ వారితో మొక్కలు నాటించే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మా చిన్నతనంలో వన మహోత్సవం గురించి పుస్తకాలలో ప్రత్యేకంగా చదువుకున్నామని కానీ నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వనమోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు అవడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా ఎక్కువ అటవీ విస్తీర్ణం కలిగి ఉందని, జిల్లాలో వనదేవతలు కొలువై ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని



వసతులతో కూడిన అద్భుతమైన పార్కును రూపొందించాలని అటవీ శాఖ అధికారులను కోరారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సామాజిక విలువలు, అడవుల వల్ల కలిగే లాభాలు, ఉపయోగాలు గురించి తెలుసుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వేసవికాలంలో ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదయాయని, ఉష్ణోగ్రతలు తగ్గించడానికి అడువుల పెంపకం ఒకటే మార్గమని ప్రతి ఒక్కరు అడవుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని, మొక్కలను పెంచడంతో పాటు సంరక్షణ కూడా చూసుకోవాలని అన్నారు. సీసీఎఫ్ ప్రభాకర్ మాట్లాడుతూ అడవుల శాతాన్ని పెంచడమే లక్ష్యంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అడవులను నరికిన, ఆక్రమించడానికి ప్రయత్నించిన కఠిన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ బాధ్యతగా అడవుల సంరక్షణకు పాటుపడాలని కోరారు. అనంతరం జిల్లాలో వనమహోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, షిల్ లను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డిఎఫ్.ఓ రాహుల్ కిషన్ జాదవ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హేయ్ దూల... అస్సేయ్ దూల...!

**హుస్సేన్, హుస్సేన్‌ల త్యాగనిరతికి ప్రతీక మొహర్రం**

**గ్రామాల్లో సందడి చేస్తున్న సవార్లు**

**మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు**




చెన్నారావుపేట జులై 15 (సూర్య మేజర్ న్యూస్): మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకలు గ్రామాల్లో అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. న్యాయం, అన్యాయానికి మధ్య జరిగిన పవిత్ర యుద్ధంలో అమరులైన హుస్సేన్, హుస్సేన్ లను స్మరిస్తూ జరుపుకునే పండుగే మొహర్రం. ఈనెల 8న సోమవారం మొహర్రం వేడుకలు గ్రామాలలో ప్రారంభం కాగా ఈ వేడుకలు తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలు అందుకున్న అనంతరం తిరిగి పదవ రోజైన ఈ నెల 17న బుధవారం పీరీల నిమజ్జనంతో మొహర్రం పండుగ ముగియనుంది. అదే రోజు మొహర్రం వేడుకలను గ్రామాలలోని హిందూ, ముస్లింలు కలిసి ఘనంగా జరుపుకోనున్నారు. అలాగే ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం ముస్లింలకు నూతన సంవత్సరం మొహర్రం పండుగనుండే ప్రారంభం కానుంది.

### గ్రామాల్లో పీరీల సందడి...

మొహర్రం పండుగ వేడుకలను హిందూ, ముస్లింలు కలిసి ఘనంగా జరుపుకుంటారు. పది రోజులపాటు గ్రామాలు, పట్టణాల్లో కుల మతాలకు అతీతంగా పీరీల వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తారు. అన్ని గ్రామాల్లో పిరిమ్మలను నిలబెట్టే స్థలం (ఆషుర్ ఖానా)లను శుభ్రం చేసి పీరీలను ప్రతిష్టించారు. అలాగే అల్వా (నిప్పుల గుండం) చుట్టూ తిరుగుతూ హేయ్ దూల... అస్సేయ్ దూల... అంటూ ఆటలు ఆడతారు. మొదటి ఐదు రోజులు సవార్లను పీరీల కొట్టాల్లోనే ప్రతిష్టించి ముజావర్లు (పూజారులు) ప్రత్యేక పూజలు చేపడతారు. ఆరవ రోజు నుండి పదవ రోజు వరకు సవార్లను గ్రామాల్లో ఇంటింటికి మొక్కుల కోసం తిప్పుతారు. 9వ రోజున ఉదయం పెద్ద ఎత్తున పాలతో మటికీలను తయారుచేసి అగ్నిగుండం వద్ద ప్రత్యేక పూజలు చేసి కందూరు నిర్వహిస్తారు. అదే రోజున వైభవోపేతంగా దీపారాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. అంతేకాకుండా అలయ్.. బలయ్.. కార్యక్రమాన్ని కూడా చేపడతారు. పదవ రోజున ఉదయం గ్రామాలలో పీరీలను ఊరేగించి నీటిలో నిమజ్జనం చేస్తారు. తదనంతరం అల్వాను (అగ్నిగుండం)ను పూడ్చివేసి దాని పై దానిమ్మ లేదా వేప వివిధ రకాల పండ్ల మొక్కలను నాటుతారు. అదే రోజు అంటే 17న బుధవారం మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో హిందూ, ముస్లింలు కలిసి కుల మతాలకతీతంగా అత్యంత వైభోపేతంగా జరుపుకుంటారు.

### 17న మొహర్రం వేడుకలు



### మొహర్రం పండుగ నేపథ్యం...

ఇస్లామిక్ మత పరిరక్షణ కోసం జరిగిన పవిత్ర యుద్ధంలో మహమ్మద్ ప్రవక్త మనుమలు ఇమామ్ హుస్సేన్, ఇమామ్ హుస్సేన్ లు ఈ మాసంలోని పదవ రోజున వీర మరణం పొందారు. వారి త్యాగనిరతిని స్మరిస్తూ పది రోజుల పాటు సంతాప సూచకంగా మొహర్రం వేడుకలను నిర్వహిస్తారు. అసువులు బాసిన వారి పేరిట పీరీలను ప్రతిష్టించి పది రోజులపాటు గ్రామాలు, పట్టణాలలో అత్యంత వైభోపేతంగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అప్పటి రాజైన అమీర్ మౌలానా కుమారుడు యాజిద్ కు వారసత్వంగా





రాజ్యాధికారాన్ని కట్టబెట్టడాన్ని హుస్సేన్, హుస్సేన్ లు అప్పట్లో తీవ్రంగా వ్యతిరేకిస్తారు. ఇస్లాం మతానికి వ్యతిరేకంగా ఇలాంటి పనులు చేయవద్దని ప్రజాభీష్టం మేరకే ఎంపిక జరగాలని వారు కోరుతారు. దీంతో హుస్సేన్, హుస్సేన్ లపై కక్ష పెంచుకున్న యాజిద్ సైన్యంతో వచ్చి నమాజ్ (ప్రార్థన) చేస్తున్న వారిపై దాడి చేసి హతమారుస్తాడు. హుస్సేన్, హుస్సేన్ లతోపాటు ఆ యుద్ధంలో రక్తసంబంధీకులు చాలామంది చనిపోతారు. అనంతరం వెదురు బొంగులకు వారి తలలను పెట్టి అపహస్యం చేస్తూ ఊరేగించారనేది ప్రచారంలో ఉంది. అప్పటినుండి ఏటా వారి త్యాగాన్ని స్మరిస్తూ మొహర్రం పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. పీరీల కొట్టంలోని పెట్టెలో దాచిన సవార్లు (పీరీలను) శుభ్రం చేసి వెదురు బొంగులకు అమర్చి దట్టిలతో ప్రత్యేకంగా వాటిని అలంకరిస్తారు. ఆ తర్వాత ఆషుర్ ఖానాలో వాటిని ప్రతిష్టించి అనంతరం గ్రామాలలో వాటిని ఇంటింటికి మొక్కుల కోసం తిప్పుతూ ఊరేగిస్తారు.

### మొక్కులు చెల్లించుకోనున్న భక్తులు....

ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పీరీలను గ్రామాలలోని వీధులలో ఊరేగింపు నిర్వహిస్తూ ఇంటింటికి తిప్పుతారు. భక్తులు ఊదు, బెల్లం కుడుకలు, దట్టిలను సమర్పించి మొక్కులు చెల్లిస్తారు. మరికొందరు తొట్టెలను కానుకలుగా కట్టి తమ కోరిన కోర్కెలు తీర్చాలంటూ తమ తమ మొక్కులు చెల్లించుకుంటారు. సంతానం లేని వారు పీరీల వద్దకు వచ్చి వరంపడతారు. దీంతో గ్రామాలు, పట్టణాలలో ఎటు చూసినా సవార్ల సందడే కనిపిస్తుంది.

### త్యాగనిరతికి ప్రతీక మొహర్రం...

**మహమ్మద్ అంకూస్, చెన్నారావుపేట**

త్యాగనిరతికి ప్రతీకగా మొహర్రం పండుగ నిలుస్తుంది. ప్రతి సంవత్సరం హిందూ, ముస్లింలు కలిసికట్టుగా మొహర్రం పండుగ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకుంటాం. గ్రామాల్లో పీరీలను ఇంటింటికి తిప్పుతాం. భక్తులు కుల మతాలకతీతంగా కానుకలను వేస్తూ మొక్కులు చెల్లించుకుంటారు. అంతేకాక పది రోజులపాటు గ్రామంలో సందడి వాతావరణం కనిపిస్తుంది. చివరి రోజైన పదవరోజు మొహర్రం వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకుంటాం.


జై కాంగ్రెస్
జైజై కాంగ్రెస్
రాష్ట్ర నాయకులు, మాజీ ZPTC -రఘునాథపల్లి
గౌ॥శ్రీ మారుజోడు రాంబాబు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
పోకల శివకుమార్
మాజీ సర్పంచ్ - రఘునాథపల్లి
సీనియర్ నాయకులు, మాజీ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు - జనగామ


జై కాంగ్రెస్
జైజై కాంగ్రెస్
రాష్ట్ర నాయకులు, మాజీ ZPTC -రఘునాథపల్లి
గౌ॥శ్రీ మారుజోడు రాంబాబు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
నామల బుచ్చయ్య
సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటి వైస్ చెర్మన్ - జనగామ


రాష్ట్ర నాయకులు, మాజీ ZPTC -రఘునాథపల్లి
గౌ॥శ్రీ మారుజోడు రాంబాబు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
ధ్యావర యాకయ్య
బీ.ఆర్.యస్ సీనియర్ నాయకులు
రఘునాథపల్లి


జై కాంగ్రెస్
జైజై కాంగ్రెస్
రాష్ట్ర నాయకులు, మాజీ ZPTC -రఘునాథపల్లి
గౌ॥శ్రీ మారుజోడు రాంబాబు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గొరిగె రవి
మాజీ రైతు కో-ఆర్డినేటర్
రఘునాథపల్లి మండలం

## చిన్న ఎల్లాపూర్ చిర్రకుంట గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం



గూడూరు జులై 15 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మండలం అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ యమునా ఆధ్వర్యం లో చిన్న ఎల్లాపూర్ గ్రామం సమీపంలోని చిర్రకుంట గ్రామంలో వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ శిబిరానికి మొత్తం 25 మంది ని వైద్య పరీక్షలు నిర్వహించి ఇద్దరిని జ్వర పీడితులుగా గుర్తించి రక్త పరీక్ష చేసి మందులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా చిర్రకుంట తండా గ్రామం లో కూడా మొత్తం 32 మందిని పరీక్షించి ముగ్గురు జ్వరం తీవ్రంగా ఉండగా వారిని గుర్తించి రక్త పరీక్ష చేసి మందులు ఇచ్చారు. ఈ వైద్య శిబిరం అనంతరం గ్రామంలో డ్రై డే కార్యక్రమాలు చేసుకుంటూ పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత మీద ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్ డాక్టర్ శ్రీమన్నారాయణ పిహెచ్ఎన్ కోమల హెచ్ఈఓ లోక్యానాయక్ ఎం ఎల్ హెచ్ పి విశాల్ సూపర్వైజర్ హేమలత హెల్త్ అసిస్టెంట్స్ సర్దార్ బాబు లాలు నరేందర్ రెడ్డి ఫార్మసిస్ట్ రఘు స్టాఫ్ నర్స్ రజిత ఏఎన్ఎం స్రవంతి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సీఐ ఎస్ఐలను సత్కరించిన పెయింటర్లు



గోవిందరావుపేట, జూలై 15 (మేజర్ న్యూస్ సూర్య) : నూతనంగా సిఐ గా బాధ్యతలు చేపట్టిన గద్ద రవీందర్ తో, పాటు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అచ్చ కమలాకర్ లను సోమవారం బిఆర్ అంబేద్కర్ పెయింటర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు రంజిత్, ఉపాధ్యక్షులు గురుకు మహేష్, ప్రధాన కార్యదర్శి ఎల్లావుల రాకేష్ సోమవారం పసర పోలీస్ స్టేషన్లో అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు బొడ్డు రాకేష్, గురుకు సురేష్, రాజేష్ వేణు, కిషోర్, ప్రసాద్, మాదాసి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మిత్తింటి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం అన్నదానం



వరంగల్ (జులై 15 )సూర్యా న్యూస్: వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభలో అనేక పదవులలో విశేష సేవలు అందించిన మిత్తింటి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం సోమవారం వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మిత్రమండలి కార్యాలయం ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఆర్యవైశ్య మిత్రమండలి అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు అనేక సేవా కార్యక్రమాలను కీర్తిశేషులు మిత్తింటి వెంకటేశ్వర్లు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుమారుడు హరీష్ ఆర్యవైశ్య మిత్ర బృందం కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ పరమేశ్వర్ పుల్లూరి రఘుబాబు మిత్తింటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి




## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ

ములుగు, సూర్యప్రతినిధి జులై 15 (మేజర్ న్యూస్): వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి వరదలపై ఎన్డిఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సూచించిన జాగ్రత్తలు నియమాలు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో బోట్స్, లైఫ్ జాకెట్స్ సిద్ధంగా చేశామని అధికారులు అందుబాటులో ఉండాలని, వైద్య సిబ్బంది పాముకాటు కు యాంటి వినం అందుబాటులో ఉంచుకోవాలని , స్థానికంగా ఉండే ఆశ వర్కర్స్ లకు వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్డిఆర్ఎఫ్ బృందం



ప్రతినిధి (ఐఎన్ఎస్ పి) భూపెంద్ర కుమార్ మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిఓ లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## లోప భూయిష్టంగా నూతనంగా అమల్లోకి వచ్చిన క్రిమినల్ చట్టాలు

## పరకాలలో విధులకు గైర్హాజరైన న్యాయవాదులు



పరకాల, జూలై 15. మేజర్ న్యూస్ : ఇటీవ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన క్రిమినల్ చట్టాలల్లో కొన్ని ప్రొవిజన్స్ లోప భూయిష్టంగా ఉన్నాయని పేర్కొంటు సోమవారం పరకాలలో న్యాయవాదులు విధులకు గైర్హాజరై కోర్టు బయట న్యాయవాదులు నిరసన వ్యక్తం చేస్తు నూతన క్రిమినల్ చట్టా లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల స్వామి మాట్లాడుతూ లోప భూయిష్టంగా ఉన్న ప్రొవిజన్స్ వల్ల చట్టాల అమలులో అనేక ఇబ్బందులు తలెత్తుతాయని అందు వల్ల కేంద్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా అమ ల్లోకి వచ్చిన చట్టాలను నిపుణులచే అధ్యాయనం చేయించి తొలగించాలన ఆయన కోరారు. ఇలాంటి ప్రొవిజన్స్ వల్ల కక్షిదారులకు జరిగే అసౌకర్యాన్ని గుర్తించి సుప్రీం కోర్టు మరింత తోతుగా అంశాలను పరిశీలించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు పున్నం రాజిరెడ్డి, ఒంటేరు రాజమౌళి, మేరుగు శ్రీనివాస్, కూకట్ల శ్రీనివాస్, గండ్ర నరేష్ రెడ్డి, వేణు, లక్కం శంకర్, రాజు, రమేష్, రాహుల్, విక్రమ్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మిన ,తయారికి పాల్పడితే సంక్షేమ పథకాలు నిలిపి వేస్తాం

### గుడుంబా, డ్రగ్స్ నిర్మూలనకై పరస్పర సహకారంతో కృషి చేయాలి పోలీస్, ఎక్సైజ్ , రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటి, మున్సిపల్ అధికారులతో సమన్వయ సమావేశం: పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ



పరకాల, జూలై 15, మేజర్ న్యూస్ : గుడుంబా అమ్మకం, తయారి కి పాల్పడితే వారి సంక్షేమ పథకాలు నిలిపి వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ తెలిపారు. సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాయలంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి పోలీస్, ఎక్సైజ్ రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటి , మున్సిపల్ అధికారులతో ఆర్డిఓ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గుడుంబా , డ్రగ్స్ నిర్మూలన కై డిపార్ట్మెంట్ పరస్పర సహకారంతో కృషి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ముందుగా మండలాల వారీగా గుడుంబా తయారు చేసే వారు, అమ్మే వారి జాబితా తయారు చేయాలని తదుపరి వారందరితో మండలాల వారీగా సమావేశమై వారి నుండి ఇకపై గుడుంబా అమ్మిన తయారు చేసిన ప్రభుత్వం నుండి పొందే అన్ని పథకాలు , సదుపాయాలు తీసి వేయడానికి, కరెంట్ సప్లై,వాటర్ సప్లై పెన్షన్స్ ఇతర ప్రభుత్వ పథకాలు నిలిపి వేయడం జరుగుతుందని చెప్పడమే కాకుండా వారి నుండి అంగీకర హామీ పత్రాన్ని తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏసిపి కిషోర్ కుమార్, ఆత్మకూర్, గీసుకొండ, పరకాల సిఐలు, పరకాల, శాయంపేట, దామెర, ఆత్మకూర్, గీసుకొండ ఎస్సైలు,ఎంపిడిఓలు, ఎలక్ట్రిసిటి , మున్సిపల్ అధికారులు పాల్గొన్నట్లు పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ తెలిపారు.

# కులగణన చేసే వరకు పోరు ఆపేది లేదు

**ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే కామారెడ్డి నుంచి కరీంనగర్ వరకు కులగణన సాధన యాత్ర**

**జులై 18న హన్మకొండ లో కుల గణన సాధన యాత్ర సభ: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్**




హనుమకొండ జూలై 15 , మేజర్ న్యూస్: రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దమాషా ప్రకారం పెంచే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. ఆదివారం హన్మకొండ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరీ రవి కృష్ణ గౌడ్ మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీలకు తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సమగ్ర కులగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతంకు బీసీ రిజర్వేషన్లను పెంచుతామని స్పష్టమైన హామీనిచ్చిందని, ఇచ్చిన హామీని ఎన్నికల్లో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను ప్రభుత్వానికి గుర్తు చేయడానికి, ప్రభుత్వం పైన నిరంతరం ఒత్తిడి పెంచడానికి, బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి నుంచే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల ఐకాస ఆధ్వర్యంలో సమగ్ర కులగణన సాధన యాత్రను నిర్వహిస్తున్నామని, ఈ యాత్ర ఈనెల 14న కామారెడ్డి నుంచి ప్రారంభమై కరీంనగర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 17 రోజుల పాటు ఉంటుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 18న హన్మకొండ హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో సమగ్ర కులగణన సాధన యాత్ర సభ ఉంటుందని, ఈ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ కులస్తులందరూ, కులాల కతీతంగా, పార్టీలకతీతంగా ఏకమై సమగ్ర కులగణన సాధన యాత్ర సభలో అత్యధికంగా పాల్గొని, బీసీల ఐక్యతను చాటలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, దాడి మల్లయ్య యాదవ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్, బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేల శోభరాణి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు కాసగాని అశోక్ గౌడ్, పంజాల మధు, డా. ఒడితల రాము, అరేగంటి నాగరాజు, కురిమిళ్ల శ్రీనివాస్ గౌడ్, మారగోని రవి, తంగళ్లపల్లి రమేష్, పెరుమాండ్ల అనిల్, రాధిక, ప్రమోద, కాశెట్టి రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఎమ్మెల్యే రేవూరి నిర్లక్ష్యమే రాకపోకలకు అంతరాయం: మంతెపూరి తిరుపతి

పరకాల రూరల్ జూలై 15 మేజర్ న్యూస్: పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్లక్ష్యమే కంఠాత్మకూర్ బ్రిడ్జి పక్కన పోసిన రోడ్డు కొట్టుకపోవడానికి నిదర్శనం అని ధర్మసమాజ్ పార్టీ కంటత్మకూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మంతెపూరి తిరుపతి అన్నారు. ఆదివారం కురిసిన వర్షానికి నాణ్యత లోపంతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టే కాంట్రాక్టర్ పోసిన బైపాస్ రోడ్డు కొట్టుకుపోవడంతో దాన్ని సోమవారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు వర్షాకాలం ప్రారంభమయ్యే ముందు మొదలుపెట్టి కాంట్రాక్టర్ బడా నాయకుల కుమ్మక్కుతో నాణ్యత లోపంతో బైపాస్ రోడ్డు పోసి చిన్న వర్షానికి కొట్టుకుపోయే విధంగా రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని ఈ నిర్లక్ష్యానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కారణమని ప్రధాన





రహదారి అయిన అంబాల హనుమకొండ రోడ్డుపై వాహనదారులు చాలామంది వెళ్లి వచ్చేవారని వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామాల రైతులు మరియు గీత కార్మికులు జీవనోపాధి కోసం వాగు దాటి వెళ్లకపోతే జీవనం కొనసాగదని త్వరగా ఈ నష్టానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రతిష్టంగా బైపాస్ రోడ్డు వేయించి రాకపోకలు జరిగేలా చేయాలని లేనియెడలో ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుస్స తిరుపతి, గ్రామ నాయకులు వేముల తిరుపతి, ప్రశాంత్ ,సన్నీ,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షనిగా బీసీ నేత పేరును అధిష్టానం పరిశీలించడం హర్షనీయం

**ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్**



తాడ్వాయి జులై 15మేజర్ న్యూస్ సూర్య: పీసీసీ అధ్యక్ష పదవికి బీసీ నేత పేరును అధిష్టానం పరిశీలించడం హర్షించ దగ్గ విషయమని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధిష్టానం బీసీ నేత అయినటువంటి అప్పటి పీసీసీ అధ్యక్షునిగా డి శ్రీనివాసును నియమించారని.వారి ఇద్దరి కళాయికతోనే కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు అధికారంలోకి వచ్చిందని ఈసారి కూడా పిసిసి అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని అలాగే కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ నేత బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పేరును అధిష్టానం పరిశీలించడం హర్షనీయమని మృదుస్వవబి,స్నేహశీలి మహోన్నతమైన నాయకుడు గతంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నో సేవలందించారని అలాగే ప్రస్తుతం జరిగిన ఎంపీ, ఎమ్మెల్యేల ఎలక్షన్లలలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశల కృషి చేశాడని బీసీలకు సమన్యాయం జరుగుతుందని కార్యక్రమంలో మాజి సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య,ములుగు జిల్లా మహిళా వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు పోలేబోయిన సృజన, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట - అంగన్వాడి బాట




పరకాల రూరల్ జూలై 15 మేజర్ న్యూస్: అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం నడి కూడ మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ర్యాలీ తీయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ భాగ్యలక్ష్మి సూపర్వైజర్ శ్రీదేవి హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ భాగ్యలక్ష్మి. మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యనుకు సంబంధించిన అంగన్వాడి పిల్లలను అంగన్వాడీలో చేర్పించి వారి భవితకు పునాది వేయాలని పిల్లలకు వారి శారీరక అభివృద్ధి తోడ్పడతాయని తదితర అంశాలు తల్లులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ నారగాని అనిత. సంపూర్ణ కళావతి వినోద హేమలత సుగుణ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు .

## నోటు పుస్తకాలు పంపిణీ



వేలేరు జూలై 15 సూర్య న్యూస్ : వేలేరు గ్రామానికి చెందిన మాడిశెట్టి సంపత్ సోమలక్ష్మి దంపతులు జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధికమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు.సమాజం లో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం,జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి దాతలు సహకరించలని విజ్ఞప్తి చేసారు.జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ యం.రాజన్న మండల పరిషత్ పాఠశాల హెచ్ యం. లీలా బాయి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.